

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 253 శనివారం 12 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## స్టార్టప్‌ల కోసం భారత్‌లో ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్

- బ్రిక్స్ దేశాలు దీన్ని వాడుకోవచ్చు: మోదీ
- ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపర ఆంక్షలు పెరుగుతుంటే, భారత్ ఆర్థిక బంధాల్ని బలోపేతం చేస్తుందన్న మోదీ
- వ్యాపార భాగస్వామ్యాలే వెన్నెముక అని ప్రస్తావించిన పుతిన్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందన్న ఇరాన్ అధ్యక్షుడు
- ప్రపంచ జీడీపీతో పోలిస్తే బ్రిక్స్ దేశాల ఆర్థిక వృద్ధి రెట్టింపు వేగంతో దూసుకెళ్తోంది

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం

# బాధాకరం

- మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా?
- డీఎస్సీపై వైఎస్సార్సీపీ ఆరోపణలపై ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి లోకేశ్
- కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదు
- ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదు



**అమరావతి**

మాజీ సీఎం జగన్‌కు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలుసా? అని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. డీఎస్సీ పక్రియపై జగన్ విషం కక్కడం చాలా బాధాకరమని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ ఆరోపణలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన వీడియో విడుదల చేశారు. కోర్టు చివాట్లు పెట్టినా జగన్‌లో మార్పు రాలేదన్నారు. ఉపాధ్యాయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని, వారి జోలికొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువత కష్టాలు చూశానన్న లోకేశ్, ఏటా 3 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్లలో సుమారు 30 వేల టీచర్లు భర్తీ చేస్తామని తేల్చి చెప్పారు. - మిగతా3లో

## దస్త్రాల పరిష్కారంలో

# జాప్యం వద్దు



- సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల దుమ్మా
- వివరణ తీసుకోవాలంటూ సీఎస్‌కు సీఎం ఆదేశం
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌చార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద..
- ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశానికి పలువురు అధికారులు దుమ్మా కొట్టారు. దీంతో సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. - మిగతా3లో

BRICS 2026

## బ్రిక్స్ సదస్సు సర్వం సిద్ధం

- ఏఐ నుంచి వాణిజ్యం వరకు వీటిపైనే ఫుల్ ఫోకస్!
- శని, ఆదివారాల్లో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు సర్వం సిద్ధం
- ఈ మెగా సదస్సుకు హాజరుకానున్న ప్రపంచంలోని పలుదేశాల అగ్రనేతలు
- ముఖ్యంగా చైనా అధినేత జిన్‌పింగ్ ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌కు రావనుండటం ఆసక్తి



## 'భారత్- రష్యా బంధానికి పునాది వేసింది నెహ్రూనే'

- కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు- బీజేపీ కౌంటర్!
- రష్యాతో మైత్రి క్రెడిట్‌కు సంబంధించి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం
- రష్యాతో బలమైన సంబంధాలకు నెహ్రూనే కారణమంటున్న కాంగ్రెస్
- దేశాన్ని కాంగ్రెస్ ముంచితే మోదీ నిర్మించారని బీజేపీ కౌంటర్!



## నేతన్నలకు

# ఊరట

- నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తుల్లో కీలక నిబంధన మినహాయింపు
- 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి**

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వద్ధ్యాప్యం, వితంతు, - మిగతా3లో

## యథాతథంగా

# ఎక్సైజ్ ట్యాక్స్

- అక్టోబర్ 1 నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ
- 2026-27 ఎక్సైజ్ పాలసీ విడుదల
- దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి
- 2026-27 మద్యం విధానంపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలపై మార్గదర్శకాలు విడుదల

**అమరావతి**

2026-27 ఎక్సైజ్ పాలసీపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణాల మంజూరు, ఫీజుల విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కొత్త ఎక్సైజ్ విధానం 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. కొత్త పాలసీలో మద్యం దుకాణాల సంఖ్యను పెంచడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలను ఓపెన్ కేటగిరీలో, మరో 340 దుకాణాలను కల్లుగీత కార్మికులకు రిజర్వ్‌డ్ కేటగిరీలో కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం ఉన్న దుకాణాలకు వర్తిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను యథాతథంగా కొనసాగించనున్నారు. ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు : 50 వేలలోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.60.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.30 లక్షల ఫీజును నిర్ణయించారు. 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ కేటగిరీకి రూ.71 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.35 లక్షల ఫీజు వసూలు చేయనున్నారు. 5 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో ఓపెన్ కేటగిరీ దుకాణానికి రూ.93.5 లక్షలు, రిజర్వ్‌డ్ కేటగిరీకి రూ.46.8 లక్షల ఫీజు నిర్ణయించారు. పర్మిట్ రూమ్‌లకు రూ.5 లక్షలు : అదేవిధంగా పర్మిట్ రూమ్‌లకు - మిగతా3లో



### ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు

## పుతిన్ సవాల్

- 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్



## యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్‌లీక్, అధిక ఫీజుల గురించి ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- వ్యవస్థను మార్చాలంటే ప్రతి విద్యార్థి స్వరాన్ని వినడం అత్యవసరమన్న ప్రతిపక్షనేత

# దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు

-మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను కూడా అందరి అభిప్రాయాలు తీసుకుని తయారు చేస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చినప్పుడే పనితీరును సవరించుకోగలమని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇక ఆన్‌లైన్ ద్వారానే ఫైళ్లను నిర్వహించాలని, ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని తెలిపారు. మాన్యువల్ ఫైళ్లు నడిపితే ఇకపై తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ.. ఈ అంశంపై మంత్రులు కూడా దష్టి పెట్టాలని సూచించారు. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాలకు ఒక్కో ఈవీ సైకిల్ ఇవ్వాలి. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాల్లో ఒక్కో ఉద్యోగికి ఒక్కో బాధ్యత మాత్రమే అప్పగించాలనే విధానం కష్టసాధ్యమైంది. కొంతమందిపై ఎక్కువ పని భారం ఉంటే.. మరికొందరికి చాలా తక్కువ పని ఉంటోంది. దీన్ని సరిచేసి రేషనలైజ్ చేయాలి. పనిభారం పెంచకుండా వివిధ బాధ్యతలను అప్పగించేలా చూడాలి. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది విధుల స్పష్టత కోసం జాబ్ ఛార్ట్ సిద్ధం చేయాలి" అని సీఎం ఆదేశించారు.



### డ్రోన్లతో వైద్యం, వ్యర్థాలతో సంపద.. ఏపీ కలెక్టర్ల బెస్ట్ ఐడియాలు!

ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో తాము చేపట్టిన వినూత్న కార్యక్రమాలను, వాటి ద్వారా సాధించిన సత్ఫలితాలను ఈ సదస్సులో వారు పంచుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'ప్రాజెక్ట్ డ్రోన్' పేరుతో మారుమూల గిరిజన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా అత్యవసర ఔషధాలు, రక్త నమూనాలను సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ నిశాంతి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 20 వేల మందికి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అనంతపురం జిల్లాలో 'స్కూల్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్' ద్వారా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో 'స్వర్ణ భవిత' పేరుతో ఆటిజం బాధితులైన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విద్య, వైద్యం, థెరపీ సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో 'హాణఋాఅ-డిజిటల్ స్కూల్ లెర్నింగ్' కార్యక్రమం కింద 22 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించారు.

'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' పద్ధతిలో తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లోనూ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి వివరించారు. ఈ విధానంలో జిల్లాలో ఇప్పటికే 1.94 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో 'వేస్ట్ టూ వెల్త్' ప్రాజెక్టు ద్వారా వ్యర్థాల నుంచి 'గ్రీన్ గోల్డ్' బ్రాండ్‌తో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్నట్లు కలెక్టర్ రాజాబాబు తెలిపారు. సత్యసాయి జిల్లాలో 'పునర్జీవం' ప్రాజెక్టు కింద బయోచార్‌తో భూసారాన్ని పెంచుతున్నామని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుతున్నామని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వివరించారు.

### డ్రగ్స్, మహిళలపై వేధింపులు, రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు ఆయన శ్రీకారం చుట్టారు. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపుల పట్ల జీరో టాలరెన్స్, జీరో రోడ్డు ప్రమాదాలు' లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'త్రిశూల్' పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, వ్యవస్థీకృతంగా సాగుతున్న వేధింపులపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై మంత్రుల కమిటీ లోతైన అధ్యయనం చేస్తుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి జిల్లాకు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 30 మంది కానిస్టేబుళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. గంజాయి సహా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి విస్తృత ప్రచారం కల్పించాలని, విశాఖపట్నం, తిరుపతి, అమరావతి నగరాల్లో డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, ప్రతి ప్రమాదాన్ని క్షుణ్ణంగా ఆడిట్ చేసి, అందుకు గల కారణాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.

గత రెండేళ్లలో రాష్ట్రంలో నేరాలు 14 శాతం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 29.2 శాతం తగ్గాయని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం శిక్షల ఖరారు రేటు (కన్విక్షన్ రేటు) 47 శాతంగా ఉందని, దీనిని మరింత పెంచాలని సూచించారు. నేరం జరిగిన 30 నిమిషాల్లోపే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, కేసుల సత్వర పరిష్కారానికి 'వన్ కోర్టు-వన్ కానిస్టేబుల్' విధానాన్ని పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సూచించారు. నేరం జరిగిన 30 నిమిషాల్లోపే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, కేసుల సత్వర పరిష్కారానికి 'వన్ కోర్టు-వన్ కానిస్టేబుల్' విధానాన్ని పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# వారసుల కోసమే సీనియర్ల ప్రయత్నాలు

**శ్రీకాకుళం :** ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ఖాళీ అవుతోందన్న సంకేతాలు రోజురోజుకూ మరింత బలపడుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల ఘోర పరాభవం తర్వాత ఉనికి కోల్పోతున్న వైఎస్ఆర్‌సీపీలో కొనసాగడం తమ రాజకీయ భవిష్యత్తుకే కాకుండా, తమ వారసుల అరంగేట్రానికి కూడా ముప్పు అని సీనియర్ నేతలు గ్రహించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు తన కుమార్తె సిరి సహస్రతో సహా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఈ ఒక్క ఘటన ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని వైఎస్ఆర్‌సీపీ అగ్రనేతలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లయింది.ప్రస్తుతం ఉత్తరాంధ్రకు చెందిన పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి కీలక నేతలు టీడీపీ, జనసేన అధిష్టానాలతో తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు. ఈ వలసల వెనుక ఉన్న ప్రధాన రాజకీయ కారణం రాబోయే మహిళా రిజర్వేషన్లు, వారసత్వ రాజకీయం . 2029 నాటికి చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలుకావడం ఖాయమని తేలడంతో పాటు, ఇటీవల టీడీపీ మహానాడులో మంత్రి నారా లోకేష్ బిల్లు పాస్ కాకపోయినా పార్టీ తరఫున మహిళలకు 33% టికెట్లు కేటాయిస్తామని సంచలన ప్రకటన చేశారు. దీంతో తమ కుమార్తెలను లేదా కోడళ్లను రాజకీయ బరిలోకి దించాలనుకుంటున్న సీనియర్ నాయకులకు కూటమి పార్టీలే సురక్షితమైన, ఆశాజనకమైన వేదికలుగా కనిపిస్తున్నాయి.వైఎస్ఆర్‌సీపీ జెండాపై పోటీ చేస్తే భవిష్యత్తులో గెలిచే అవకాశాలు శూన్యమని, తమ వారసుల రాజకీయ జీవితాలు ప్రారంభంలోనే దెబ్బతింటాయని ఈ సీనియర్లు భావిస్తున్నారు. అందుకే, చిన్న శ్రీను తన కుమార్తెను జెడ్పీ చైర్‌పర్సన్‌గా నిలబెట్టే ముందస్తు వ్యూహంతో టీడీపీ పసుపు కండువా కప్పుకున్నట్లే.. మిగిలిన ముగ్గురు ఉమ్మడి జిల్లాల నేతలు కూడా తమ మహిళా వారసులను స్థానిక సంస్థలు, రాబోయే అసెంబ్లీ స్థానాలకు స్థిరపరచేందుకు కూటమి నేతలతో రాయబారాలు నెరుపుతున్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వం



వైపు నుంచి కూడా ఈ వలసలకు గ్రీన్ సిగ్నల్ లభిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఏకపక్ష విజయాలు సాధించి, ప్రతిపక్షాన్ని క్షేత్రస్థాయి నుంచి పూర్తిగా తుడిచిపెట్టాలనేది కూటమి వ్యూహం. బలమైన ఓటు బ్యాంక్, సామాజిక వర్గ సమీకరణాలు ఉన్న వైఎస్ఆర్‌సీపీ సీనియర్ల వారసులను చేర్చుకోవడం ద్వారా తమ గెలుపు అవకాశాలను మరింత సుగమం చేసుకోవచ్చని టీడీపీ-జనసేన వర్గాలు లెక్కిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ ఒక రకమైన శూన్యతలోకి జారుకుంటోందనడంలో ఎలాంటి సందేహం లేదు. అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరి, పార్టీ పునర్నిర్మాణంలో కొరవడిన దిశానిర్దేశం వల్ల విసిగిపోయిన నేతలు.. తమ వారసుల భవిష్యత్తును కాపాడుకునేందుకు పవర్ అండ్ ఫ్యూచర్ ఉన్న కూటమి వైపే మొగ్గు చూపుతున్నారు. రాబోయే స్థానిక పోరు నాటికి ఉత్తరాంధ్ర వైఎస్ఆర్‌సీపీ నుంచి మరిన్ని వికెట్లు పడటం, వారసుల రాజకీయ రంగానికి కూటమి వేదికగా మారడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.పవర్ అండ్ ఫ్యూచర్ ఉన్న కూటమి వైపే మొగ్గు చూపుతున్నారు. రాబోయే స్థానిక పోరు నాటికి ఉత్తరాంధ్ర వైఎస్ఆర్‌సీపీ నుంచి మరిన్ని వికెట్లు పడటం, వారసుల రాజకీయ రంగానికి కూటమి వేదికగా మారడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# కాలుష్య నియంత్రణలో ఢిల్లీ బెస్ట్

**విశాఖపట్టణం :** రాజధాని ఢిల్లీతో పోటీ పడడమే కాదు బెస్ట్ ర్యాంక్ ని విశాఖపట్నం అందుకుంది. దేశ రాజధానితో సమానంగా విశాఖ పెర్ఫార్మెన్స్ చేయడం ఇక్కడ విశేషం. ఏ విషయంలో అంటే కాలుష్య నియంత్రణలో. పకడ్బందీగా చర్యలు తీసుకుని విశాఖ దేశంలోనే మంచి ర్యాంక్ ని అందుకుంది. అలాగే ఢిల్లీ తో కలసి 21వ ర్యాంక్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో ఢిల్లీ విశాఖ 21వ ర్యాంక్ ని కలిసి పంచుకున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకులలో విశాఖ ఈ విధంగా ఇంట్రెస్టింగ్ రిజల్ట్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకులలో లక్నోకు అగ్ర స్థానం దక్కింది. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో నంబర్ వన్ గా నిలిచింది. అలాగే ఇండోర్ రెండో స్థానంలో ఉంటే 195 పాయింట్లతో జబల్‌పూర్ మూడో స్థానంలో ఉంది. ఇక ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గత ఏడాది ఢిల్లీ 32వ స్థానంలో ఉంది. అయితే ఈసారి ఢిల్లీ తన ర్యాంకును మరింతగా మెరుగుపరుచు కోవడం విశేషంగా పేర్కొంటున్నారు. దేశంలో చూస్తే ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో ఉంటే పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి.ఏమిటీ ర్యాంకులు వీటి వెనక కథ ఏంటి అంటే ఈ ర్యాంకులు అందుకున్న నగరాల్లో కాలుష్యం పూర్తిగా తొలగిపోయింది అని కాదు, అయితే కాలుష్యం విషయంలో ఈ నగరాలు తీసుకుంటున్న కీలక చర్యలు, రోడ్లపై దుమ్ము ధూళీ లేకుండా సక్రమంగా ఉంచడం, పేరుకుపోకుండా ఘన వ్యర్థాల తొలగింపు, వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వెదజల్లే ఉద్గారాలను వీలైనంత మేరకు తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, కాలుష్యం మీద ప్రజలలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులను జాతీయ స్థాయిలో ప్రకటిస్తారు. ఈ నగరాలలో గాలి నాణ్యత తక్కువగా ఉండొచ్చు అయితే కాలుష్య నియంత్రణ చర్యలు బలంగా అమలు అవుతున్నందువల్ల ఏదో నాటికి నాణ్యమైన గాలి ఆ నగరాలకు దక్కుతుందని అంటున్నారు. జాతీయ స్వచ్ఛమైన గాలి



కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తోంది నిజానికి ఢిల్లీ అంటేనే కాలుష్యం అని చెబుతారు. శీతాకాలంలో అయితే ఢిల్లీలో ఎవరూ ఉండలేని పరిస్థితి తలెత్తుతుంది. విపరీతంగా వచ్చే పొగమంచు అలాగే విషపూరితమైన గాలి ఉన్నప్పటికీ ఢిల్లీ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకున్న చర్యలు గొప్పగా ఉన్నాయని అంటున్నారు. దీని వల్ల ఢిల్లీ ఏదో నాటికి కాలుష్యం కోరల నుంచి బయట పడుతుంది అని అంటున్నారు. అలా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. ఇక విశాఖ విషయం తీసుకుంటే అంతకంతకు ఈ నగరంలోనూ కాలుష్యం పెరిగిపోతోంది. అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది. అందుకే మంచి ర్యాంక్ ని పొందింది అని అంటున్నారు.అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది. అందుకే మంచి ర్యాంక్ ని పొందింది అని

## యథాతథంగా ఎక్సైజ్ ట్యాక్స్

-మొదటిపేజీ తరువాయి

రూ.5 లక్షలు, రూ.7.5 లక్షల ఫీజులను వసూలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రతి మద్యం దుకాణం, పర్మిట్ రూమ్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేసింది. అలాగే జిల్లాల్లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయాల్లో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## డీఎస్సీపై జగన్ విషం కక్కడం బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

"వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో భర్తీ చేసిన టీచర్ పోస్టులు సున్నా. చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీపైనే. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు సుమారు 300 కేసులు వేశారు. 300 కేసుల్లోనూ ప్రభుత్వాన్ని కోర్టులు తప్పుపట్టలేదు. డీఎస్సీపై ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టీచర్లపై ఒత్తిళ్లు, దాడులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారు. మూడేళ్లుగా సాగిన లీగల్ ప్రాసెస్ పూర్తయింది. చంద్రబాబుకు క్లీన్‌చిట్ వచ్చింది. త్వరలోనే కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం"

జగన్ చెప్పిన అసత్యాలే మళ్లీ మళ్లీ చెబుతున్నారు: చెప్పిన అబద్ధాలనే జగన్ మళ్లీ మళ్లీ చెబుతున్నారని శాప్ ఛైర్మన్ రవినాయుడు మండిపడ్డారు. డీఎస్సీపై ఉన్నతాధికారులు చెప్పినా జగన్‌కు అర్థం కావడం లేదన్నారు. డీఎస్సీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఏ ఒక్క అభ్యర్థి ఎవరూ ఫిర్యాదు చేయలేదని, కేవలం తన సొంత మీడియా సాయంతో బాధితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తెచ్చిందని రవినాయుడు గుర్తు చేశారు.

అందులో భాగంగా మెరిట్ సాధించిన క్రీడాకారులకు ఎలాంటి పరీక్ష లేకుండానే ఉద్యోగాలు కల్పించేలా జీవో 4 తీసుకొచ్చామన్నారు. ఈ విధానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు గానీ, జీవో జారీ చేసినప్పుడు గానీ జగన్ ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. డీఎస్సీని అడ్డుకోవడానికి జగన్ కుట్ర చేస్తూ 16 వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తుతో రాజకీయ చెలగాటం ఆడుతున్నారని రవినాయుడు ధ్వజమెత్తారు.

నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలన్నదే జగన్ లక్ష్యమని విమర్శించారు. నాలుగు నెలలుగా చెబుతున్న అవే ఆరోపణలను మళ్లీ రెండు గంటల ప్రెస్‌మీట్‌లో వల్లె వేశారని అధికారులు, విద్యాశాఖ మంత్రి ఇప్పటికే ఆధారాలతో వాస్తవాలను వెల్లడించినా కావాలనే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ హయాంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన ఉద్యోగాలు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు, రికార్డులపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీపీఎస్సీ, గ్రూప్-1 వ్యవహారాలను డీఎస్సీకి ముడిపెట్టి నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

## నేతన్నలకు ఊరట

-మొదటిపేజీ తరువాయి



ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు.

# కొత్త పొలిటికల్ పార్టీకి స్పేస్ ఉందా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఏళ్ల తరబడి కీలక సూత్రధారిగా, వైసీపీకి ఆయువుపట్టులా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు సొంతంగా పార్టీ పెట్టేందుకు రెడీ అయ్యారు. తాను సీఎంని అవుతా అంటే ఇంకా తేడాగా ఉంటుందని .. జెన్ జీని సీఎంను చేస్తానని వింత మాటలు చెబుతూ ప్రెస్మీట్ పెట్టారు. ఆయన తీరు చూసిన వారికి ఎవరికైనా రాజకీయ ఉత్సాహం గానీ, దూకుడు గానీ కనిపించడం లేదని అనిపిస్తుంది తీవ్రమైన అలసట, ముఖంలో నీరసం స్పష్టంగా కనిపిస్తోంది. ఏదో ఒత్తిడితో ఆయన రాజకీయ ప్రకటన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది.విజయసాయిరెడ్డికి ఉన్న ఏకైక బలం ఆర్థిక వనరులు. రాజకీయాల్లో డబ్బు ఉంటే సరిపోదు, దానిని నమ్మివచ్చే నాయకులు, కేడర్ ఉండాలి అనేది ప్రాథమిక సూత్రం. విజయసాయిరెడ్డి వద్ద వనరులకు లోటు లేకపోయినా, కేవలం ఆయన పెట్టే ఖర్చులను చూసి , డిజిటల్ మీడియా ఫండింగ్‌ను ఆశించి వచ్చే అనుచరులు మాత్రమే ఆయన చుట్టూ చేరే అవకాశం ఉంది. ప్రజాదరణ, మాస్ ఇమేజ్ ఉన్న రాజకీయ నేతలెవరూ తమ భవిష్యత్తును ఆయన కొత్త పార్టీకి తాకట్టు పెట్టే సాహసం చేయరు. నియోజకవర్గాల్లో పట్టున్న నాయకులు కాకుండా, కేవలం నిధులు గుంజుకునే అవకాశం కోసమే వచ్చే ద్వితీయ శ్రేణి నేతలు, తాత్కాలిక అవకాశవాదులతో పార్టీ నడపడం ద్వారా ఆయనకు రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు. చివరికి మిగిలేది కేవలం ఖర్చు మాత్రమే.ఈ కొత్త ప్రయోగం వెనుక ఆయన అసలు కారణం ఏమిటన్న ప్రశ్న వస్తోంది. వైసీపీని వీడిన నాటి నుంచి జగన్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ, జగన్ పక్కన తనకు దక్కాల్సిన ప్రాధాన్యత , స్థానం మళ్లీ లభిస్తుందనే ఆశ ఆయనలో లోలోపల ఉందనే సంకేతాలు పదే పదే కనిపిస్తున్నాయి. నేరుగా వైఎస్సార్‌సీపీలోకి వెళ్లలేని పరిస్థితి ఉండటంతో, బయట ఒక మూడో ప్రత్యామ్నాయంగా లేదా ఒక రాజకీయ శక్తిగా తన ఉనికిని చాటుకోవడం ద్వారా.. జగన్ తన ప్రాధాన్యతను గుర్తించేలా చేయాలనే ఒక బార్గెనింగ్ స్ట్రాటజీ కూడా ఇందులో దాగి ఉండవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు, పాత కేసుల నుంచి రక్షణ, రాజకీయ రంగంలో కొనసాగుతున్నామనే ఒక కవచాన్ని కాపాడుకోవడం లేదా ఇతర కేంద్ర పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గడమూ ఈ కొత్త పార్టీ వెనుక కారణాలు కావచ్చు. అయితే, సొంతంగా ప్రజాకర్షణ లేని వ్యూహకర్తలు పార్టీలు పెట్టి జనం ముందుకు వెళ్లినప్పుడు ఎదురయ్యే ఆర్థిక, రాజకీయ పరాభవాలు చరిత్రలో చాలానే ఉన్నాయి. సాయిరెడ్డి వంటి సీనియర్ ఆడిటర్, వ్యూహకర్తకు ఈ విషయం తెలియంది కాదు. అయినప్పటికీ, ఆశయం కంటే ఒత్తిళ్లు, వ్యూహాల కంటే ఖర్చులే ఎక్కువగా ఉన్న ఈ కొత్త రాజకీయ ప్రయాణంలో విజయసాయిరెడ్డికి లభించే రాజకీయ మైలేజ్ అతిస్వల్పమే. పార్టీ నిర్మాణం, డిజిటల్ మీడియా నిర్వహణ పేరిట కోట్లాది రూపాయల ఖర్చు మినహా.. క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు ఏమీ ఏర్పడదు.సాయిరెడ్డి వంటి సీనియర్ ఆడిటర్, వ్యూహకర్తకు ఈ విషయం తెలియంది కాదు. అయినప్పటికీ, ఆశయం కంటే ఒత్తిళ్లు, వ్యూహాల కంటే ఖర్చులే ఎక్కువగా ఉన్న ఈ కొత్త రాజకీయ ప్రయాణంలో విజయసాయిరెడ్డికి లభించే రాజకీయ మైలేజ్ అతిస్వల్పమే. పార్టీ నిర్మాణం, డిజిటల్ మీడియా నిర్వహణ పేరిట కోట్లాది రూపాయల ఖర్చు మినహా.. క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు ఏమీ ఏర్పడదు.

# ఉద్యాన కళాశాలలో ఓజోన్ డే -- ఎల్ నినో క్విజ్ పోటీలు

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 11:

ప్రపంచ ఓజోన్ దినం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓజోన్ పరిరక్షణ, ఎల్ నినో ప్రభావం, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన క్విజ్ పోటీలు రెండవ రోజు డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉద్యాన కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల డీన్ డాక్టర్ నాగరాజు ప్రారంభించి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, ఓజోన్ పొర పరిరక్షణ, ఎల్ నినో వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు, క్విజ్ మాస్టర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సమకాలీన అంశాలపై అవగాహన పెంచడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, సమాజానికి




ఉపయోగపడే విద్యా, వైద్య,పర్యావరణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను సంస్థ నిరంతరం నిర్వహిస్తోందని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్విజ్ పోటీలలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానాల విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ సదరున్నీసా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యశ్వంత్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృషభాచలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు

**-భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి:**
**ఆర్‌జేసీ బి. మహేశ్వరరెడ్డి**

వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త).





పాపాగ్ని నదీ తీరంలోని ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ మల్టీజోన్-2, తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ బి. మహేశ్వరరెడ్డి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆర్‌జేసీ.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నదాన ప్రసాదం పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు కార్యనిర్వహణాధికారి కే. సుభాష్ తెలిపారు. ఆలయ ప్రాశస్త్యాన్ని భక్తులకు తెలియజేసేలా గండి క్షేత్రంతో పాటు ముఖ్య కూడళ్లలో ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు పూల మొక్కలు, దేవతా వృక్షాలను విరివిగా పెంచాలని ఆదేశించినట్లు ఈఓ తెలిపారు. వేంపల్లి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న దేవస్థానం కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన నివేదికలను ఇంజినీరింగ్ అధికారులకు పంపాలని ఆదేశించినట్లు చెప్పారు.ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఈఓ కే. సుభాష్ తెలిపారు.

# మట్టి వినాయకులనే పూజించాలి






**-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:**
**ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ**

వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో జల కాలుష్యం ఏర్పడుతుందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ పిలుపునిచ్చారు.వేంపల్లెలోని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పురవీధుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడటంతో పాటు జల కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రకృతి పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణహితమైన వినాయక చవితిని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కుమార్‌రాజా, జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, పీడీ తేజేంద్ర, అధ్యాపకులు హరిత, రాజారెడ్డి, వీరారెడ్డి, వినోద్, శ్రీను, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జెవివి లక్ష్యం

**-మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి.. సైన్స్ జీవితంలో భాగమని గుర్తించాలి: ఎంఈఓ--1 వెంకటరామిరెడ్డి**

వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక (జెవివి) ప్రధాన లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి--1 శ్రీ వెంకటరామిరెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ--1 వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక అనేక విజ్ఞాన పరీక్షలు, కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో జ్ఞానాన్ని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని సూచించారు. సైన్స్ మానవ జీవనంలో ఒక భాగమని ప్రతి విద్యార్థి గుర్తించాలని అన్నారు.మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు మొత్తం 11 జట్లు పాల్గొన్నాయని, వీటిలో ప్రైవేటు పాఠశాలల నుంచి 6, ప్రభుత్వ పాఠశాలల నుంచి 5 జట్లు ఉన్నాయని తెలిపారు.జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చెరుకూరు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా జెవివి కార్యకర్తగా వివిధ హోదాల్లో సేవలందిస్తున్నానన్నారు. ఇలాంటి సైన్స్ టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడంతో పాటు వారిని భవిష్యత్‌లో మంచి పౌరులు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదటి స్థానంలో నిలవగా, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పరిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించారు. రెండో స్థానంలో ప్రైవేటు విభాగంలో చైతన్య పాఠశాల మరో జట్టు, ప్రభుత్వ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. మూడో స్థానంలో ప్రైవేటు విభాగంలో శ్రీ స్వామి వివేకానంద హైస్కూల్, ప్రభుత్వ విభాగంలో ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాల విద్యార్థులు నిలిచారు.



విజేతలకు అనంతరం సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. జెవివి మండల ప్రధాన కార్యదర్శి కేశవులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి పోటీలో పాల్గొనడాన్ని అలవాటుగా చేసుకోవాలని, నిరంతరం ప్రయత్నిస్తే విజయం తప్పక సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఉద్యోగ భద్రత, ఆరోగ్యం పని పరిస్థితులు (కేంద్ర) నియమాలు పై అవగాహన సదస్సు. .





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11

కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, గనుల భద్రతగా కార్యాలయం, నెల్లూరు రీజియన్ నుండి రాజ్ కిషోర్ సింగ్ , గనుల భద్రతా సంచాలకులు మరియు డో కుపర్తి కిషోర్ కుమార్ గనుల భద్రతా ఉపసంచాలకులు తుమ్మలపల్లి యురేనియం లొ "ఉద్యోగ భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితులు (కేంద్ర) నియమాలు, 2026" పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికుల భద్రతా, సంక్షేమం లో పాటించవలసిన నియమాలు, వాటి ప్రాముఖ్యత ను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. గని కార్మికుల హాకులు, మేనేజ్మెంట్ వారి బాధ్యతలు, వివరించారు. , డి డి ఎం ఎస్ కిషోర్ కుమార్ త్రాగునీరు ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ ,కార్మికుల హెల్త్ చెక్ అప్ ప్రతి ఏడాది చేయించి ఒకవేళ వారికి ఎ టువంటి వ్యాధులుఉన్న కంపెనీ భరించాల్సిందిగా వారికి క్యాంటీన్ లు కూడా పరిశీలించి పరిశుభ్రమైన బోజనసాధుపయలు ఉండేలా చూడాలని సకాలం లో వేతనాలు మరియు కొత్తగా సెంట్రల్ రూల్స్ అన్ని ఇంప్లిమెంట్ చేయాలని కోరడం జరిగినది, డి ఎం ఎస్ రాజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ట్రైనింగ్ క్లాసెస్ కండక్ట్ చేసి ప్రతి ఒక్కరిని భద్రత ఆరోగ్యం తప్పకుండా కార్మికుల రక్షణ పాటించాలని కంపెనీలో ఎటువంటి సంఘటనలు జరిగినా ఏ విధమైన ప్రాబ్లం అనిపించిన తమకు గానీ కంపెనీ సీనియర్స్ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది, ఇవన్నీ తప్పకుండా పాటించాలని కంపెనీ యాజమాన్యం కు సూచించడం జరిగింది.

## చౌడేశ్వరి దేవి అమ్మవారికి కూష్మాండ దీప హారతులు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణ మాసము అమ్మవారి జన్మతిథి అయిన అమావాస్య చివరి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు,ప్రత్యేకించి శ్రావణ చివరి శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయమున ఉదయం 10.30 గంటలకు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రత్యేకముగా ఆలయంలో కూష్మాండ దీపాలు వెలిగించి అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి దేవస్థానము ప్రాముఖ్యత ప్రత్యేకత గురించి మాట్లాడుతూ శుక్రవారము లేదా మంగళ వారము పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కోరిన కోరికలు తప్పకుండా నెరవేరుతాయని భక్తుల నమ్మకము అని తెలిపారు. కుంకుమార్చనలు అభిషేకాలు ఇతర పూజలు చేపించుకోదలచినవారు ఆలయ అర్చకులు మఠం.ప్రవీణ్ స్వామి వారిని సంప్రదించాలని తెలిపారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో జై చౌడమ్మ తల్లి కాపాడమ్మ అని మార్మోగాయి. .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

## చెకుముకి' ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11



బాలికల ఉన్నత పాఠశాలలి పులివెందుల మండల స్థాయిలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన "చెకుముకి' ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాలల విభాగం నుండి శ్రీ విద్యాధరి పాఠశాల చిన్నారులు ప్రతిభ చూపి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలకు మండల విద్యాశాఖాధికారి ఎస్. రామానాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సి. గంగిరెడ్డి ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు. వీరు జిల్లా స్థాయిలో ఈ నెల 27 న పాల్గొననున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితాల ప్రచురణ

# ఎంపీడీఓ యం శారదమ్మలి

వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 11 :



రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి వేముల మండలంలో ఓటర్ల జాబితాను శుక్రవారం ప్రచురించినట్లు ఎంపీడీఓ యం శారదమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములమండల వ్యాప్తంగా మొత్తం 22,378 మంది ఓటర్లు ఉండగా, వారిలో 10,987 మంది పురుషులు, 11,391 మంది మహిళలు ఉన్నారని ఆమె వెల్లడించారు. ఓటర్ల జాబితాలను ఎంపీడీఓ కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం మరియు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలనార్థం ప్రచురించడం జరిగిందని తెలిపారు. టర్లు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని, ఒకవేళ అభ్యంతరాలు లేదా మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ శారదమ్మ సూచించారు. కావున సంబంధిత ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత కార్యాలయాలను సందర్శించి జాబితాలను పరిశీలించగలరని కోరారు.

## మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఇద్దాం**

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11



భారతీయ సంస్కృతిలో ఏ పూజ లేదా శుభకార్యం ప్రారంభించినా తొలిపూజ అందుకొనే దేవుడు విఘ్నేశ్వరుడు. సెప్టెంబర్ 14న జరుపుకునే వినాయక చవితి ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణను నేర్పించే పండుగ. ఈ పండుగను పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవడం మన బాధ్యత. అందుకే అందరం మట్టి గణపతులనే పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**-మట్టి గణపతి విశిష్టత-ఆధ్యాత్మిక ప్రాధాన్యత:**

మట్టి నుంచి పుట్టి, మట్టిలోనే కలిసిపోయే తత్వాన్ని మట్టి వినాయకుని పూజ గుర్తుచేస్తుంది. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయి. పసుపు, కుంకుమ, మట్టిలోని ఖనిజాల వల్ల జలవనరులు శుభ్రపడతాయి. పార్వతీ దేవి మట్టితోనే గణపతిని తయారు చేసి ప్రాణప్రతిష్ఠ చేసిందనే పురాణగాథ మట్టి గణపతి విశిష్టతకు ప్రధాన నిదర్శనం.

**-ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల నష్టాలు**

పిఓపి విగ్రహాలు నీటిలో త్వరగా కరగవు. నిమజ్జనం తర్వాత నెలల తరబడి నీటిపై తేలుతూ దేవుడిని అవమానించినట్లవుతుంది. విగ్రహాలకు వాడే కెమికల్ రంగులలోని సీసం, కాడ్మియం వంటివి నీటిని తీవ్రంగా కలుషితం చేస్తాయి. కలుషిత నీటి వల్ల చేపలు, ఇతర జలచరాలు చనిపోతాయి. ఆ నీటి వల్ల పశువులకు, మనుషులకు రోగాలు వస్తాయి.

**-మన బాధ్యత**

దేవుడికి భక్తి ముఖ్యం తప్ప ఆడంబరాలు కావు. ఈ వినాయక చవితికి ఇళ్లలో, మండపాల్లో మట్టి గణపతులనే ప్రతిష్టిద్దాం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను బహిష్కరించి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని కానుకగా ఇద్దాం..

# కమల్ అమృత్ వాణి-255



పరోపకారసిద్ధ్యర్థం యస్య జీవనమర్పితమ్ ।
తస్య జన్మ సఫలం ప్రోక్తం లోకహితాయ కేవలమ్ ॥

తాత్పర్యం.మన జీవితం కేవలం మన కోసమే కాదు,మన చుట్టూ ఉన్నవారి జీవితాల్లో వెలుగు నింపడానికి కూడా.ఒకరికి అందించిన చిన్న సహాయం వారి జీవితంలో గొప్ప మార్పుకు కారణం కావచ్చు.పరోపకారం అంటే సంపదను పంచడమే కాదు,సమయం, జ్ఞానం, ఓదార్పు, అవకాశాన్ని పంచడమూ పరోపకారమే. ఎదుటివారి కన్నీటిని తుడిచే చేయి వెయ్యి మాటలకంటే గొప్పది.లోకహితానికి ఉపయోగపడిన జీవితం నిజంగా ధన్యమైనది.

-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ప్రజా సమస్యలపై మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రగుడిపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి స్థానిక ప్రజలను కలిసి అడిగి తెలుసుకున్నారు. ప్రజల వినతి మేరకు గ్రామంలో ప్రధానంగా నెలకొన్న తాగునీరు, యూజీడీ సమస్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న వైఎస్ మనోహర్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి తాగునీరు, యూజీడీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, ఎస్సీ నాయకులు కోళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కదిలించే వార్త
● https://epaper.kadilinchevaartha.com



# " మానవత" సేవలు ప్రశంసనీయం

-ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11**

పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( మెయిన్) ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు."విద్యార్థులు--నైతిక విలువలు" అనే అంశముపై ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన తమ పాఠశాల లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పలు సేవా కార్యక్రమాలతో మానవత ముందుకు సాగుతోందన్నారు. మానవత సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి మాట్లాడుతూ మానవీయ విలువలతో సమాజంలో మంచి పౌరులుగా తయరుకావాలన్నారు. సత్ ప్రవర్తన గురించి విద్యార్థులకు వివరించారు .తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జి చంద్రశేఖర్ రెడ్డి తమ ప్రసంగంలో "మానవత సంస్థ "ఆవిర్భావం, సంస్థ ఆశయాలు, చేపడుతున్న పలు రకాల కార్యక్రమాలను గురించి విశదీకరించారు. కార్యదర్శి గురు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో మెలగాలన్నారు. మంచి సమాజాన్ని నిర్మించడానికి దోహదపడాలని చెప్పారు .కోశాధికారి హరిచంద్ర రెడ్డి విషయ పరిజ్ఞానానికి సంబంధించి పలు ప్రశ్నలను విద్యార్థులకు సంధించారు.

-విజేతలకు మెమంటసెప్టెంబ

విద్యార్థులు -- మానవీయ విలువలు" అనే అంశంపై మానవత నిర్వహించిన పోటీ పరీక్షలో ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్న ఎస్ అసిఫా, వి చేతన్ కుమార్ రెడ్డి , ఎం నిత్యశ్రీలకు మెమంటోలను, ఫైళ్లను మానవత అందజేసింది. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బివి కృష్ణారెడ్డి , మాజీ కార్యదర్శి ఎం వి శేషయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడితోనే పర్యావరణ పరిరక్షణ!

-చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు





**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**

వినాయక చవితిని పురస్కరించుకుని వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులతో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న విద్యార్థులు వినాయకుని విశిష్టతను వివరిస్తూ పాటలు, నృత్యాలు, స్కిట్లు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. పండుగలను ఆనందంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ స్పృహ, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా.. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన అవగాహన

-కడపలో సమన్వయ, సహాయక బృందాలతో సమావేశం

**వేంపల్లె సెప్టెంబరు 11(కదిలించే వార్త):**



స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కడప పార్లమెంట్ పరిధిలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడపలోని దేవుని కడప కాలువ ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కడప పార్లమెంట్ సమన్వయకర్త, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సమక్షంలో సమన్వయ, సహాయక బృందాలతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాలు, అనుసరించాల్సిన కార్యాచరణ, ఎన్నికల వ్యూహాలపై బృంద సభ్యులకు అవగాహన కల్పించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సూచించారు.కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను జనసేన పార్టీ సహాయక బృందం సభ్యుడు దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాసరి రవిశంకర్‌తో పాటు నాగ మల్లికార్జున, జనసేన పార్టీ సమన్వయ, సహాయక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో చైతన్య విద్యార్థుల సత్తా

-మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక




**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్--2026లో వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొనగా, బి.ధర్మతేజ, ఎం.ధనుష్, బి.గంగా ప్రియదర్శిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 26న కడపలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకుని పోటీ పరీక్షల్లో రాణించడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

# వేంపల్లెలో పారిశుధ్యం పడకేసింది

-36 నెలలుగా ఈపీఎఫ్ చెల్లింపులు లేక పారిశుద్ధ్య కార్మికుల విధుల బహిష్కరణ

-జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలి: డాక్టర్ తులసిరెడ్డి

**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**



వేంపల్లె మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పరిస్థితులు దారుణంగా మారాయని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం కడప జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు.దాదాపు 50 వేల జనాభా కలిగిన వేంపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బందికి 36 నెలలుగా ఈపీఎఫ్ చెల్లింపులు జరగకపోవడంతో వారు గత వారం రోజులుగా విధులకు దూరంగా ఉన్నారని తెలిపారు. దీంతో పట్టణంలోని వీధులు చెత్తాచెదారంతో నిండిపోయాయని, డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోయిందని పేర్కొన్నారు. పందులు, ఆవులు, దోమలు, ఈగలతో ప్రజలు సహజీవనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇదే పరిస్థితి కొనసాగితే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈపీఎఫ్ కింద సుమారు రూ.34 లక్షలు చెల్లించాల్సి ఉందని, నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ స్వర్ణ పోర్టల్ హెడ్ ఓపెన్ కాకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని తెలిపారు. ఈ సమస్య పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయిలో పరిష్కరించాల్సి ఉందని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వేంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలపై గత జూలై 19న జిల్లా కలెక్టర్ దృష్టికి లేఖ ద్వారా తీసుకెళ్లినట్లు తులసిరెడ్డి తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను పాఠశాలకు పంపించినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు కూడా ప్రారంభించలేదని, ఈ నేపథ్యంలో కలెక్టర్ మరోసారి ప్రత్యేకంగా దృష్టి సారించి వేంపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సమస్యలతో పాటు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని తులసిరెడ్డి కోరారు.

# 10 రోజుల్లో పెండింగ్ ఈపీఎఫ్ చెల్లింపు

-పారిశుద్ధ్య కార్మికులతో చర్చించిన టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి

-ఈపీఎఫ్, పంచాయతీ అధికారులు హామీతో సమ్మె విరమణ

**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**

వేంపల్లె పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 36 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్ చెల్లించాలంటూ చేపట్టిన సమ్మెతో పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. దీంతో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులతో చర్చించారు.కార్మికుల సమస్యలను తెలుసుకున్న రామమునిరెడ్డి.. పెండింగ్ ఈపీఎఫ్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పారిశుద్ధ్య కార్మికులను వెంట తీసుకుని కడపలోని ఈపీఎఫ్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించారు. 36 నెలలకు సంబంధించిన ఈపీఎఫ్ బకాయిలను చెల్లించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పెండింగ్ ఈపీఎఫ్ సమస్యను పరిష్కరించేందుకు 10 రోజుల గడువు ఇవ్వాలని కోరగా, ఈ వ్యవధిలో బకాయిలను చెల్లించి సమస్యను పరిష్కరిస్తామని ఈపీఎఫ్ అధికారులు హామీ ఇచ్చినట్లు రామమునిరెడ్డి తెలిపారు.పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడం వల్ల మరిన్ని ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే విధుల్లోకి వెళ్లాలని కార్మికులను ఆయన కోరారు. ఈపీఎఫ్ సమస్య పరిష్కారం అయ్యే వరకు అధికారులతో నిరంతరం మాట్లాడి కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2025లో మూడు నెలల వేతనాలు కూడా కార్మికులకు అందలేదని రామమునిరెడ్డి తెలిపారు. ఈ విషయంపై డీపీవోను సంప్రదించగా నూతనంగా వచ్చిన స్వర్ణ పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ కావడం లేదని, దీంతో వేతనాలు చెల్లించేందుకు వీలు కావడం లేదని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందని అధికారులు తెలిపారన్నారు.బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ద్వారా



పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి మూడు నెలల పెండింగ్ వేతనాలు కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రామమునిరెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు.అధికారుల హామీతో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించి విధుల్లోకి వెళ్లేందుకు అంగీకరించారు. దీంతో వేంపల్లె పట్టణంలో నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. పట్టణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.

# తిరుమల తిరుపతి స్థానికుల సమస్యలు, పట్టణాభివృద్ధిపై స్పందించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిడిపి ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్

-ముఖ్యమంత్రి, టిటిడి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామని హామీ

-బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్.

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 సెప్టెంబర్**

తిరుపతిలో తిరుమల.. తిరుపతి స్థానికుల సమస్యలు, పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు మరియు టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేబీ శ్రీనివాస్‌లకు బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ ఈరోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికుల ప్రయోజనాలు, తిరుపతి అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన 5 ముఖ్యమైన డిమాండ్లను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది: స్థానికులకు ప్రత్యేక గ్యాలరీలు: తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో తిరుమల తిరుపతి స్థానికుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలను కేటాయించాలి. .రోజువారీ దర్శనం: సంవత్సరం పొడవునా ప్రతిరోజు ఒక గంట పాటు స్థానికులకు తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యం కల్పించాలి. .తిరుపతి డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఏర్పాటు. తిరుపతి నగర అభివృద్ధి కోసం టిటిడి ఆధ్వర్యంలో 13వ ట్రస్ట్‌గా "తిరుమల తిరుపతి డెవలప్‌మెంట్ ట్రస్ట్"ను ఏర్పాటు చేయాలి. .లోకల్ అడ్వైజరీ కమిటీ స్థానిక ఆలయాల నిర్వహణ, సమస్యలపై చర్చించేందుకు స్థానికులతో కూడిన ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలి. .అడిషనల్ ఈవో క్యాంప్ ఆఫీస్ తరలింపు: తిరుమల కొండపై ఉన్న అడిషనల్ ఈవో క్యాంప్ ఆఫీస్‌ను తిరుపతికి గానీ లేదా అలిపిరికి గానీ తరలించాలి. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధనం ఆదా అవుతుంది. అలాగే భక్తులు, ప్రజలు ముందురోజే కొండపైకి వెళ్లే శ్రమ తప్పి, దరఖాస్తులు సమర్పించడానికి సౌలభ్యంగా ఉంటుంది. ఈ వినతిపత్రంపై ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరియు జేబీ శ్రీనివాస్ అత్యంత సానుకూలంగా స్పందించారు. ఈ ఐదు పాయింట్లను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి, అలాగే టిటిడి చైర్మన్ మరియు ఈవో ల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల సానుకూల స్పందన పట్ల బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడు, బుచ్చిబాబు



నాయుడు, మునీశ్వర్ రెడ్డి, చింతకాయల కృష్ణయ్య, జెకే రాయల్, నీలాద్రి, కొండ రాజమోహన్, నెహ్రూ రాజు, రమేష్ నాయుడు, వైఎస్ బాబు, శశిగిరిరావు, చరణ్,నీలేష్, పుష్పరాజు, టీవీ రావు, లోకనాథం, రాజగోపాల్ ,అనిల్ ,అజయ్ కుమార్,దీ కుమార్ ,ఓబుల్ రెడ్డి, నవీన్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత. కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపు

-నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'మట్టి గణపతి' పోటీలు.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 11 సెప్టెంబర్**

తిరుపతిలో నగరపాలక హైస్కూల్లో భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, చిన్నతనం నుండే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ప్రకృతి సిద్ధమైన రీతిలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలనే గొప్ప ఆశయంతో తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎస్.పి.జె.ఎన్.ఎం. హైస్కూల్, ఎం.జి.ఎం. హైస్కూల్ నందు సుమారు 500 మంది విద్యార్థులతో 'మట్టి వినాయకుల తయారీ, వ్యాసరచన పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీ లను పరిశీలించిన కమిషనర్ విద్యార్థుల సృజనాత్మకత చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి మనకు దేవుడు ఇచ్చిన వరం అని తెలిపారు. భవిష్యత్ తరాల మనుగడకోసం ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పార్వతీదేవి సహజసిద్ధమైన నలుగుపిండితో వినాయకుడ్ని చేసిందని తెలిపారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను విడిచిపెట్టి, పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతిలని పూజించాలని తెలిపారు. సహజ సిద్ధమైన మట్టి వినాయకులను పూజించడం వల్ల జల వనరులు కలుషితం కాకుండా, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనా పెంపొందిస్తే, సమాజంలో గొప్ప మార్పు



వస్తుందని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల్లో తిరుపతి నగరవాసులంతా మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి, పూజించి, తిరుపతిని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు మట్టిలో విత్తనాలను కలిపి తయారు చేసిన సీడ్ గణపతి ని నిమజ్జనం చేస్తే ఇంటి పెరట్లోనే పూల, పండ్ల మొక్కలు వస్తాయని ఇవి పర్యావరణ సమతుల్యతకు దోహద పడు తాయని తెలిపారు. మీరు చేసిన విగ్రహాలు నిజమైన భక్తికి చిహ్నమని, ఈ విగ్రహాలు మీలో అజ్ఞానం తొలగించి చదువుల్లో మీరు పైకి వచ్చేలా మీకు దేవుడి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. అలాగే నగరంలో ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చిన్నతనం నుండే పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

-బ్రహ్మోత్సవ డెప్యూటేషన్ సిబ్బందికి టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సూచన

**తిరుమల కదిలించే వార్త 11 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విధులు నిర్వర్తించేందుకు వచ్చిన డిప్యూటేషన్ అధికారులు, సిబ్బంది భక్తి, నిబద్ధతతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు తిరుమల ఆస్థాన మండపంలో శుక్రవారం సాయంత్రం బ్రహ్మోత్సవాల విధుల కోసం వచ్చిన డిప్యూటేషన్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఉద్యోగులందరికీ పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఈసారి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చే అవకాశం ఉన్నందున, గత అనుభవాన్ని ఉపయోగించుకుని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తనకు కేటాయించిన విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ నిర్దేశించిన దుస్తులు ధరించాలని సూచించారు. భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఈవో సూచించారు. భక్తుల పట్ల మర్యాదగా, సేవాభావంతో వ్యవహరించి శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని కోరారు.



సమన్వయంతో పనిచేయాలి : సీవీఎస్వో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు చరిత్రలో మైలురాయిగా నిలిచేలా అధికారులు, సిబ్బంది సమష్టి కృషి చేయాలని ఆయన కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్‌చార్జ్ సీఈ మనోహరం, ఎస్ఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవోలు భాస్కర్, రాజేంద్ర, సోమన్నారాయణ, క్యాంటరింగ్ ప్రత్యేక అధికారి శ్రీ శాస్త్రి, వీజీఓ శ్రీ సురేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ





**-పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: బీటెక్ రవి**

**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**

రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె, చక్రాయపేట మండలాల్లో కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భూ సమస్యల పరిష్కార వేదికల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు, ప్రజలు తమ భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమర్పించిన అర్జీలను అధికారులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి అర్హత కలిగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భూ సమస్యల పరిష్కార వేదికల ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను నేరుగా పరిశీలించడం అభినందనీయమన్నారు. వేంపల్లె, చక్రాయపేట మండలాల్లో నిర్వహించిన సదస్సుల ద్వారా అనేక సమస్యలను అధికారులు పరిష్కరించారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీటెక్ రవి పేర్కొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష రూ.6లక్షల జరిమానా

**-తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతి కదిలించే వార్త 11 సెప్టెంబర్**

తిరుపతి జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్గరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీమతి. జి.అర్చన శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 48/2018 కేసులో ఈ ముద్దాయి టీఎన్ పాళెం ఫారెస్ట్ సెక్షన్, మేకల బండ ప్రాంతంలోని పరిధిలోని ఎర్రచందనం దుంగలతో ముత్తు సామినాదన్ అనే వ్యక్తి అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకా, కోయిలాంబర్ గ్రామానికి చెందిన వాడు, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్గరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు



ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఉమెన్ ఆంధ్ర ప్రీమియం లీగ్ లో

**-రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు తప్పక కప్ గెలుస్తుంది.**
**-మహిళా క్రికెట్ ను ప్రోత్సహిస్తున్న ఏసీఏ....**
**-మహిళా క్రికెటర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహించాలి....**
**-కడప క్రికెట్ స్టేడియం కమిటీ చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, రాయలసీమ జెన్ స్టార్స్ ఓనర్ రాజారెడ్డి**

**కడప సెప్టెంబర్ 11 కదిలించే వార్త**



సెప్టెంబర్19వ తేదీ నుండి 27వ తేదీ వరకు మంగళగిరి లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్( ఏ సి ఏ) నిర్వహించనున్న ఉమెన్ ఆంధ్ర ప్రీమియం లీగ్( డబ్ల్యూ ఏ పి ఎల్) సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ లో రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు తప్పక విజయం సాధించి కప్పును కైవసం చేసుకుంటుందని కడప క్రికెట్ స్టేడియం కమిటీ చైర్మన్ ఆర్. శ్రవణ్ రాజ్ రెడ్డి, రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు ఓనర్లు రాజారెడ్డి, అమర్ బాబు తెలిపారు. శుక్రవారం వైయస్ రాజారెడ్డి ఏసీఏ స్టేడియం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మహిళా క్రికెట్ ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. మహిళా క్రికెటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి ఆ జట్టుకు ప్రతినిత్యం వహించాలని అన్నారు. మహిళా క్రికెట్ ను ప్రోత్సహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్( ఏసీ ఏ) తొలిసారి ప్రతిష్టాత్మకంగా 2026 సెప్టెంబర్ 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉమెన్ ఆంధ్ర ప్రీమియం లీగ్( డబ్ల్యూ ఏ పి ఎల్) సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుందన్నారు. ఈ టోర్నమెంట్లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయి అన్నారు. రాయలసీమ జెన్ స్టార్స్, అమరావతి ఈ- ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ గోదావరి గోల్డెన్ ఈగల్స్ జట్లు ఉమెన్ ఆంధ్ర ప్రీమియం లీగ్(డబ్ల్యూ ఏ పి ఎల్) లో తలపడనున్నాయన్నారు. రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు కు ఇండియా క్రీడాకారులు పద్మజ కెప్టెన్ గా, వైస్ కెప్టెన్ గా అనూష వ్యవహరిస్తున్నారన్నారు. రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు తప్పక విజయం సాధించాలని ప్రతి ఒక్కరు దీవించాలన్నారు. ఈ సందర్భంగా వారు రాయలసీమ జెన్ స్టార్ జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం కె ఎస్ ఆర్ ఎమ్ కాలేజీలో జెర్సీ లాంచ్ ఈవెంట్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు నిధి అగర్వాల్, అఖిలప్రియ, పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు కెప్టెన్ పద్మజ, వైస్ కెప్టెన్ అనూష, జట్టు కోచ్ ఎం. సురేష్, మెంటార్ పైడికాల్వ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

**-రైతుసంఘం నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు**

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 11 సెప్టెంబర్**



తిరుపతి జిల్లా లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిరుపతి జిల్లా ను కరవు జిల్లా గా ప్రకటించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున, వాణిజ్య, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటల నష్టాన్ని వెంటనే అంచనా వేసి పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.ౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి, వారికి కూడా పంట నష్టపరిహారం, రుణ సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, పశువులకు మేత, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి కూలీలకు రోజుకు రూ.700 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను అరికట్టేందుకు ఉపాధి కల్పించాలని, రైతులు మరియు వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జల్లా విశ్వనాథ్,గోవిందు స్వామి,పద్మనాభరెడ్డి,ఎన్ శివ, ప్రమీల, ఓమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**-కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ దేవేంద్రప్ప, టిడిపి నాయకులు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 11 :**

అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ప్రతి క్లస్టర్, యూనిట్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకులకు సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, జిల్లా కార్యదర్శి కోనంకి గంగారామ్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**-ఈ నెల 16లోగా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి**

**-గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్**



**వేంపల్లె సెప్టెంబరు 11 (కదిలించే వార్త):**

గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు. గిరిజనులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన గిరిజనులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తమకు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గిరిజనులకు 50 ఏళ్ల వయస్సు నుంచే పింఛన్‌కు అర్హత ఉన్నందున, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.దరఖాస్తు సమయంలో సచివాలయాల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని రవికుమార్ సూచించారు. 8341418441 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తే సంబంధిత సచివాలయ కార్యదర్శితో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.అర్హత ఉన్న గిరిజనులెవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా గడువులోగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 11**



సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు అంకాలమ్మ ఆలయం లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా శ్రావణమాసం మరియు చివరి శ్రావణ శుక్రవారం అదేవిధంగా పొలాల అమవాస్య సందర్భంగా ఉదయాస్తమానం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులచే జలాభిషేకం అనంతరం ప్రత్యేక అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వగా, మహిళలు వడి బియ్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పొలాల అమవాస్య కావడంతో ఆలయం లో ప్రాధాన్యత సంతరించుకోగా అధిక సంఖ్యలో హాజరైన భక్త జనానికి ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానా

**-డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ధర్మవరం II టౌన్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు**

**- కదిలించే వార్త ధర్మవరం: సెప్టెంబర్ 11**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించబడతాయని ధర్మవరం II టౌన్ సీఐ జయ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ధర్మవరం II టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం వారిని II క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరచగా, కోర్టు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.20,000 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. ధర్మవరం II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జయ నాయక్ హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా విధానం, పోటీ తత్వాన్ని పెంపొందించలి

**-చెకుముకి పరీక్షల్లో జడ్.పి.హెచ్.ఎస్ సింహాద్రిపురం ప్రథమ స్థానం**

**సింహాద్రిపురం, కదిలించే వార్త సెప్టెంబర్ 11:**



సింహాద్రిపురం మండల స్థాయిలో శుక్రవారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షల్లో జడ్.పి.హెచ్.ఎస్ సింహాద్రిపురం విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించి, జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. సింహాద్రిపురం పాఠశాలకు చెందిన టి. లాస్యలహరి, జె. శ్రీనివాస్, బి. హాసిని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయి చెకుముకి పోటీలు సెప్టెంబర్ 27, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ హిమకుంట్ల విద్యార్థులు డి. నాగ వైష్ణవి, సి.కె. స్నేహిత, వై. తనుశ్రీ ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ మండల స్థాయి పోటీల్లో జడ్.పి.హెచ్.ఎస్ రావలకొలను,జడ్.పి.హెచ్.ఎస్ కోవరంగుట్టపల్లి, కె జి బి వి సింహాద్రిపురం పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింహాద్రిపురం పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ వై. జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆలోచనా విధానం, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ టాలెంట్ పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఈశ్వరయ్య**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 11 :**



2009 విద్యాహక్కు చట్టం నిబంధనలను ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు పకడ్బందీగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పులివెందుల పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాహక్కు చట్టం ప్రకారం అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ నిబంధనలు అమలు కావడం లేదని ఈశ్వరయ్య ఆరోపించారు. పులివెందులలోని విద్య సంస్థలు కార్పొరేట్ విద్య సంస్థలు మరియు రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో నిబంధనల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాహక్కు చట్టం కింద కల్పించాల్సిన ప్రయోజనాల విషయంలో కూడా సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన స్పందన లేదని ఆరోపించారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని విద్యాసంస్థలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు, అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం అమలుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, జర్నలిస్టులు కలిసి ప్రజా ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని గజ్జల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.

# కొండాపురంఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేసిన

**- కౌలు రైతు సంఘం కడప జిల్లా జనరల్ సెక్రెటరీ వై. వి. సుదర్శన్ రెడ్డి,**

**కడప సెప్టెంబర్ 11 కదిలించే వార్త**



ఏలినినో ప్రభావాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, కొండాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి కడప జిల్లాకు ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని విడుదల చేయాలని, కరువు పరిశీలనకు వెంటనే కేంద్రం ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కడప జిల్లా జనరల్ సెక్రెటరీ వైవీ సుదర్శన్ రెడ్డి మండలం ఎదుట నిరసన తెలియజేస్తూ ఎమ్మార్వో వినతిపత్రంలో పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ముగిసినందున కరువు మండలాలు ప్రకటించి పంటలు సాగు చేసి నష్టపోయిన రైతు,కౌలురైతులందరికీ ఇన్ పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం చెల్లించాలని కోరారు. వర్షాభావ కారణంగా పంటలు సాగు చేయకపోయిన రైతాంగానికి జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు,ఏలినీనో ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచితంగా పశుగ్రాసం,దానా అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకుడు దినకర్ బాబు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పై సమీక్షా సమావేశం

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 11 :**

అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు అధ్యక్షతన ఈరోజు నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలతో శానిటేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరి హాజరు : పబ్లిక్ హెల్త్ వర్కర్లు, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఉదయం 5:30 గంటల నుంచి 10:30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5:30 గంటల వరకు క్షేత్రస్థాయిలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ విషయాన్ని సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు : నగరంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు వారానికి 2 రోజులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు ఒక బృందంగా ఏర్పడి తమ పరిధిలోని వ్యాపార సంస్థలు, దుకాణాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వ్యాపారస్తులకు నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని, విక్రయించరాదని ఇప్పటికే పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాటిని వినియోగించే లేదా విక్రయించే వారిపై నిబంధనల మేరకు





జరిమానాలు విధించి వసూలు చేయడంతో పాటు, నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల పరిశుభ్రత: ప్రతి శానిటేషన్ సెక్రటరీ తమ పరిధిలోని ఖాళీ స్థలాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఖాళీ స్థలాల యజమానులకు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతి మున్సిపాలిటీలోని ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారని కమిషనర్ పేర్కొన్నారు. అందువల్ల నగరంలోని ఖాళీ స్థలాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, డివైడర్ల పరిశుభ్రత: నగరంలోని ప్రధాన రహదారులు, ముఖ్యంగా డివైడర్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. డివైడర్లలో ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. నగర పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అనంతపురం నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు గోపాల్, నాగరాజు, ఆంజనేయులు, విజయకుమార్, శివయ్య, ఘణేనాయక్, నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్ బాబు, ఝాన్సీ, అందరు శానిటేషన్ సెక్రటరీలు మరియు మేస్త్రీలు అందరూ హాజరుకావడం జరిగినది.

# పింఛన్ దరఖాస్తుకు 16వ తేది వరకు మాత్రమే గడువు

-పార్టీ నాయకులు చొరవతీసుకుని అర్హులతో దరఖాస్తు చేయించండి
-పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
-ఈనెల 22న మంత్రి నారా లోకేష్ పర్యటనపై చర్చ
-పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరవుతాయన్న ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 11 :**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 16వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని అర్హులైన వారితో దరఖాస్తు చేయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇదే అంశంపై ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్ల అంశంపై వారికి ఎమ్మెల్యే సునీత పలు సూచనలు చేశారు. మనం ఎక్కడికి వెళ్లినా..ఏ సమావేశం జరిగినా.. ఎక్కువ మంది పింఛన్లు అడిగే వారని గత వైసీపీ ప్రభుత్వంలో కొందరి పెన్షన్లను అన్యాయంగా తొలగించారన్నారు. ఈవిషయాన్ని తాము సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో కూడా చాలా సార్లు ప్రస్తావించామన్నారు. ఇప్పుడు 3లక్షల పింఛన్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే కొత్తగా వచ్చే పింఛన్లు అర్హులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. ఇందులో పార్టీలు చూడకుండా అర్హులైన వారి చేత దరఖాస్తు చేయించాలన్నారు. సమయం తక్కువ ఉన్నందుకు పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణుల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని.. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునేలా సహాయం చేయాలన్నారు. కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అర్హతకు అవసరమైన పత్రాలు లేదా ఏమైనా సందేహాలుంటే సచివాలయం లేక ఎంపీడీఓను సంప్రదించి స్పష్టత పొందాలని సూచించారు. ఇప్పటికే ఎస్ఐఆర్ తో పాటు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కర్నీ ఆమె అభినందించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే ఏ సమస్య మీద అయినా తాము ఉన్నత స్థాయి వరకు తీసుకెళ్తున్నట్టు చెప్పారు. హౌస్ మ్యాపింగ్ అంశాన్ని కూడా అసెంబ్లీలో ప్రస్తావించామని.. త్వరలోనే అది కూడా వస్తే చాలా



సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరోవైపు ఈనెల 22వ తేదీన నారా లోకేష్ రాప్తాడు పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను ప్రారంభిస్తారన్నారు. అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను ప్రారంభించి సభలో పాల్గొంటారన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# వినాయకచవితి సందర్భంగా వివేకానందలో మట్టి వినాయకుల తయారీ

-పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల చైతన్య సందేశం

**జగ్గంపేట సెప్టెంబర్ 11 (కదిలించే వార్త )**

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద విద్యా సంస్థలు, జగ్గంపేట ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థులు ఉత్సాహంగా మట్టి వినాయక విగ్రహాలను స్వయంగా తయారు చేశారు.సంప్రదాయ భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ఆకృతుల్లో మట్టి వినాయకులను తయారు చేశారు.ఈ సందర్భంగా సంస్థల అధినేత డా. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ, వినాయకచవితి కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా ప్రకృతిని, పర్యావరణాన్ని గౌరవించాల్సిన బాధ్యతను గుర్తుచేసే పండుగగా కూడా నిలవాలని



అన్నారు.విద్యార్థులు స్వయంగా మట్టి వినాయకులను తయారు చేయడం ద్వారా సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన, పర్యావరణ బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలకు బదులుగా సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా మన నీటి వనరులను పరిరక్షించవచ్చని చెప్పారు.భక్తి ఉండాలి... కానీ భక్తితో పాటు బాధ్యత కూడా ఉండాలి. వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని కూడా గౌరవించడం. మట్టి వినాయకుడిని



పూజిద్దాం -- మన చెరువులను, నదులను, మన పర్యావరణాన్ని కాపాడుకుందాం”అని డా. ఒమ్మి రఘురామ్ పిలుపునిచ్చారు.మట్టి వినాయకుడినే పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం”అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఘన సన్మానం

-ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సత్కరించిన నాయకులు
-మండల పరిధిలో ఆరుగురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి గౌరవం

**ఏలేశ్వరం,సెప్టెంబర్ 11 (కదిలించే వార్త) :**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఆరుగురు ఉపాధ్యాయులను మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న యర్రవరం,సి రాయవరం,జె.అన్నవరం,ఏలేశ్వరం పట్టణంలోని పాఠశాలలకు చెందిన ఎస్ కన్నబాబు,తూరౌతు శ్రీనివాసరావు,రామకృష్ణ,లోవ ప్రసాద్,జి.జయశ్రీ తదితరులను ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.ఒక వ్యక్తి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత



ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారిలో క్రమశిక్షణ,నైతిక విలువలు, సేవాభావాన్ని పెంపొందించి ప్రతి ఉపాధ్యాయుడు తన ప్రత్యేకతను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామరాజు వర్మ,ఎంఈవోలు అబ్బాయి, వరలక్ష్మి,నాయకులు సాదే లోవరాజు,పసల సూరిబాబు,కొప్పుల బాబ్జి,పసల నాగేశ్వరరావు,బుద్ధ ఈశ్వరరావు,యిజనగిరి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో ఘనంగా హిందీ దివస్, వినాయక చవితి గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**జగ్గంపేట సెప్టెంబర్ 11 (కదిలించే వార్త)**

జగ్గంపేట లోని గల భాష్యం పాఠశాలలో శుక్రవారం రోజున హిందీ దివస్, వినాయక చవితి మరియు గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు హిందీ భాష ఎంతగానో దోహదపడుతుందని, విద్యార్థులు అన్ని భాషలతో పాటు హిందీ ప్రాముఖ్యతను కూడా గుర్తించాలని తెలిపారు. 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికార భాషగా ప్రభుత్వం ప్రకటించడంతో అప్పటినుండి సెప్టెంబర్ 14వ తేదీన హిందీ దివాస్ గా జరుపుకుంటున్నామన్నారు .అలాగే వినాయక చవితి పండుగ విశిష్టతను, ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. భారతీయుల అతి ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటి అన్నారు. కుటుంబంలో వృద్ధుల పాత్ర, అభినవ తరంపై వారి



ప్రభావం ఎంతో వెలకట్టలేనిదని పేర్కొంటూ ‘గ్రాండ్ పేరెంట్స్ డే’ వేడుకల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా



భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, హిందీ ఉపాధ్యాయులు దుర్గం, ఉపాధ్యాయురాలు సుజాత, అనిత, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనకాలమ్మ జాతరకు హాజరైన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్





**కిర్లంపూడి,సెప్టెంబర్ 11 (కదిలించే వార్త)**

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ కనకాలమ్మ జాతర మహోత్సవంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రమేష్, నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అమ్మవారి ఆశీస్సులు కోరారు.జాతర సందర్భంగా గ్రామానికి వచ్చిన రమేష్‌కు స్థానికులు, ఆలయ నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామ ప్రజలతో కలిసిమెలిసి జాతర ఏర్పాట్లు, ఆలయ అభివృద్ధి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో నిరంతరం భాగస్వామిగా ఉంటూ వారికి అండగా నిలుస్తున్న తుమ్మలపల్లి రమేష్‌ను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొల్లపల్లి సూరిబాబు, మాదారపు వీరబాబు, లోకం రెడ్డి వీర గణేష్, రావులపూడి దొరబాబు, పుర్రె రాంపండు, గూడుపు రాజేష్, పప్పు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

-చేతికి అందెంత ఎత్తులో విద్యుత్ వైర్లు
-ప్రక్కకు ఒరిగిన విద్యుత్ స్థంబాలు
-భయందోళనలో స్థానికులు



**గండేపల్లి సెప్టెంబర్ 11(కదిలించే వార్త )**

జెడ్.రాగంపేట గ్రామంలోని ఎస్సీ పేట రామాలయం వీధిలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధిలో విద్యుత్ మెయిన్ వైర్లు ప్రజల తలలకు తగిలేంత తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ స్తంభాలు ఒకవైపునకు వాలిపోయి ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. నిత్యం ప్రజలు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాకపోకలు సాగించే ఈ వీధిలోనే విద్యుత్ తీగలు, స్తంభాలు ప్రమాదకర స్థితిలో ఉండటంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పదిమంది కూర్చునే అరుగుల పక్కనే స్తంభాలు ఒకవైపునకు వాలిపోవడంతో అవి ఎప్పుడు కూలి ఎవరి మీద పడతాయోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. విద్యుత్ తీగలు మరింత కిందకు వాలితే ప్రజల తలలకు తగిలే ప్రమాదం ఉండటమే కాకుండా విద్యుత్ షాక్‌కు గురై ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై



సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎన్నిసార్లు చెప్పాలని, ఎవరికైనా ప్రాణహాని జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న విషయం తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ పేట రామాలయం వీధిలో వేలాడుతున్న విద్యుత్ మెయిన్ వైర్లను, ఒకవైపునకు వాలిపోయిన స్తంభాలను పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా అరుగుల వద్ద ఉన్న వాలిపోయిన స్తంభాలను సరిచేసి, విద్యుత్ తీగలను ప్రజలకు ప్రమాదం లేకుండా తగిన ఎత్తులో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఒక ప్రాణం పోయిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని జెడ్.రాగంపేట గ్రామస్తులు కోరుతున్నారు.

# సమ్మె బాట పట్టిన బ్యాంకు ఉద్యోగులు




**జగ్గంపేట సెప్టెంబర్ 11 (కదిలించే వార్త) :**

యుఎఫ్బియు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మె చేపట్టారు.ఇందులో భాగంగా జగ్గంపేట సర్వీస్ రోడ్ లోని భారతీయ స్టేట్ బ్యాంకు గృహ రుణ కేంద్రం వద్ద ఉన్న శ్రీ కాంప్లెక్స్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఐదు రోజుల బ్యాంకింగ్ అమలు, ఏకపక్ష పనితీరు ఆధారిత ప్రోత్సాహక విధానం ఉపసంహరణ, పెండింగ్ సమస్యల పరిష్కారం మా ప్రధాన డిమాండ్లు అని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సమ్మె జరగడానికి ప్రధాన కారణం తమ పట్ల ప్రభుత్వానికి ఉన్న అలసత్వం మరియు ఉదాసీనత అని అన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం బ్యాంకు సంఘాలకు మరియు భారత బ్యాంకుల సమాఖ్యకు మధ్య ఐదు రోజుల పని దినాల గురించి ఒప్పందం జరిగి, ఆ ఫైలును భారత ప్రభుత్వ ఆమోదానికి పంపడం జరిగిందని, కానీ ప్రభుత్వం ఆ ఫైలును ఇప్పటి వరకు పరిగణలోకి తీసుకోకుండా పక్కన పెట్టడమే ఈరోజు సమ్మెకు ప్రధాన కారణమని తెలిపారు.ఆర్థిక రంగంలో పనిచేస్తున్న అన్ని సంస్థలలో ఐదు రోజుల పని దినాలు అమలులో ఉన్నప్పటికీ, బ్యాంకులకు ఆ నిబంధన వర్తింప చేయడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. పదే పదే వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఆ అంశం పట్ల ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని, దీనికి నిరసనగా ఈరోజు సమ్మె చేస్తున్నామని తెలిపారు.అలానే విభజించు పాలించు అన్నట్లు పనితీరు ఆధారిత ప్రోత్సాహకం విషయంలో ఉద్యోగుల పట్ల అసమానత్వం ఉండేలా చర్యలు తీసుకుని, తమ ఐకమత్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం కూడా ఈరోజు సమ్మెకు కారణమని అన్నారు. అలాంటిది ఉద్యోగుల పట్ల, కష్టపడి పనిచేసే క్షేత్ర స్థాయి ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం దారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం మరియు భారత బ్యాంకుల సమాఖ్య మొండి వైఖరి వీడి,తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించాలని, లేకపోతే ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజుల సమ్మెకు మరియు అక్టోబర్ 11 నుండి నిరవధిక సమ్మెకు ఇప్పటికే పిలుపు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం మెడలు వంచే విధంగా రాబోయే సమ్మెలు మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు కలిగే ఇబ్బందులకు చింతిస్తున్నామని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు సానుకూలంగా పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోభారతీయ స్టేట్ బ్యాంక్ తుని రీజియన్ రీజినల్ సెక్రటరీ లోడా విజయ్ బాబు,ఆఫీసర్స్, బ్యాంకు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావం ఉంది.. నీటిని జాగ్రత్తగా వాడుకోండి

-రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

-37మందికి రూ.20.39లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సునీత

-క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

-ప్రజా సమస్యలపై జవాబుదారీగా పని చేస్తున్నామన్న ఎమ్మెల్యే సునీత






**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 11 :**

ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. రైతులంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 37మందికి రూ. 20.39లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినా వారిని ఆదుకునే విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నట్టు చెప్పారు. ఎవరికి ఎలాంటి కష్టం ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1472మందికి 11 కోట్ల 21 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేశామని.. ఎల్ఓసీ కింద 45 లక్షలు ఇచ్చామన్నారు. ప్రమాద బీమా కింద 16 మందికి 77 లక్షలు మంజూరైందన్నారు. ఇలా మొత్తం 12 కోట్ల 43 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. మనం చేస్తున్న ఈ సాయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే సునీత సూచించారు...

**-ప్రజా సమస్యలపై జవాబుదారీగా ఉన్నాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

ప్రజా సమస్యలపై జవాబుదారిగా పని చేస్తున్నామని.. రాపాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతకు వివరించారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. కొన్నింటిపై అధికారులతో ఫోన్ మాట్లాడి.. ఎందుకు సమస్యలు పెండింగ్ లో ఉంచారని ఆరా తీశారు. మరికొన్నింటికి వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ లో ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగింది. అలాగే ఖాళీగా ఉన్న స్థానాలలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలను నియమించాలని, చెరువులకు నీళ్లు ఇవ్వాలని అడగడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోందన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. భూసమస్యల విషయంలో ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే అన్నదమ్ములు, రస్తాలు, పక్కపక్క పొలాల మధ్య ఉన్న వాటిలో పరస్పరం రాజీ దొరణితో వెళ్తేనే పరిష్కారం ఉంటుందన్నారు. పింఛన్లు కూడా త్వరలోనే అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో కూడా త్వరలోనే ఒక నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. మరోవైపు ఎల్-నినో ప్రభావం చాలా తీవ్రంగా ఉందని.. ప్రస్తుతం కొన్ని చోట్ల చెరువుల్లోనూ, బోర్లలో నీరు ఉందని వరి వంటి పంటలు పెడితే భవిష్యత్ లో నీరు అడుగంటిపోతే ఇబ్బందులు పడుతారన్నారు. ఇప్పుడు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గానికి నీరు విడుదల చేయాలని అధికారులను ఐఏబీ సమావేశంలో కోరినట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం..ఎమ్మెల్యే అమిలినేని

-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

-డీఎస్సీపై ఏ ఎంక్వయిరీ వేసిన సిద్ధమే

-గొడ్డలిపార్టీ నాయకుడు అసత్య ఆరోపణలు చేస్తున్నాడు

-పాదయాత్ర కాదు కదా ఏ యాత్ర చేసిన తిరిగి కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది..

-5300 కోట్లు ఖర్చు చేసి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారు...

-ప్రజావేదిక అంటే ఏ పార్టీ వాళ్ళు వచ్చిన సమస్య పరిష్కరిస్తాం.

-వైసీపీ పార్టీ వాళ్లకు కూడా సీఎం సహాయనిధి అందిస్తున్నాం

-ఇండియా టుడే సర్వేలో కూటమి మరో రెండు ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తేలింది

-16,340 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత యువనాయకుడిది





**కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 11 :**

కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎక్కువగా బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దరకాస్తు చేసుకున్న ఏ ఒక్క ముఖ్యమంత్రి సహాయనిధి అప్లికేషన్ వెనక్కి పంపకుండా ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్నారని గత ప్రభుత్వంలో ఒక్కరికి కూడా అందించిన పాపాన పోలేదని ఇది నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు ప్రజావేదిక నందు టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్లు, మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో 14 మంది బాధితులకు 14,48,846 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పంపిణీ చేశారు.

# ఎయిడ్స్ బాధితులపై ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో స్పందించాలి

-అర్హత కలిగిన హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులందరికీ నెలకు 4,000 సామాజిక భద్రతా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి

-పాటంశెట్టి సూర్యచంద్ర

**జగ్గంపేట సెప్టెంబర్ 11 (కదిలించే వార్త)**

ఎయిడ్స్ (పీపుల్ లివింగ్ విత్ హెచ్ ఐ వి ) తో జీవిస్తున్న వ్యక్తుల జీవన పరిస్థితులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, వారికి సామాజిక భద్రత కల్పించేందుకు నెలకు 4,000 పెన్షన్ అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఈమెయిల్, ఆన్లైన్ పి జి ఆర్ ఎస్, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వినతిపత్రం సమర్పించామని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారు అనేక సందర్భాల్లో ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతలు, ఉపాధి సమస్యలు, సామాజిక వివక్ష వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని క్రమం తప్పకుండా ఏ అర్ టీ మందులు వినియోగిస్తూ, పౌష్టికాహారంతీసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అందించే సామాజిక భద్రత మరింత బలంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కును కల్పించిందని, అలాగే ఆర్టికల్ 41లో ప్రజలకు అనివార్యమైన ఆరోగ్య,ఆర్థిక ఇబ్బందుల సందర్భాల్లో వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ సహాయం/సామాజిక భద్రత కల్పించేందుకు సమర్థవంతమైన భద్రత కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వానికి నిర్దేశించిందని.అందువల్ల హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తులకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆదుకుంటూ వారు కూడా సమాజంలో గౌరవంగా జీవించేలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని పాటంశెట్టి సూర్యచంద్ర ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు

**-"రాష్ట్రంలో హెచ్ఐవి బాధితుల సంఖ్య పరిస్థితి ఆందోళనకరం"**

ప్రభుత్వ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 3.10 లక్షల మంది హెచ్ ఐ వి తో జీవిస్తున్నారని,వారిలో సుమారు 2.38 లక్షల మంది ప్రభుత్వ ఆస్పత్రులలో గల ఆర్ట్ కేంద్రాల ద్వారా చికిత్స పొందుతున్నారని,అయితే ఎన్టీఆర్ భరోసా పథకం కింద కేవలం సుమారు 40,955 మందికి మాత్రమే నెలకు 4,000 పెన్షన్ అందుతున్న పరిస్థితి ఉందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి చికిత్స పొందుతూ సామాజిక భద్రత పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారు ఇంకా సుమారు ఒక లక్ష 90 వేల మంది ఉన్నారన్నారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న పేదలకు సామాజిక పింఛన్లు ఇవ్వకపోవడపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన సున్నితమైన అత్యవసరమైన అంశం అని సూర్యచంద్ర తెలిపారు

**-ప్రభుత్వానికి ఎయిడ్స్ బాధితుల పక్షాన మా ప్రధాన డిమాండ్లు**

1.ప్రభుత్వ ఆర్ట్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న ప్రతి అర్హత కలిగిన పి ఎల్ హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు నెలకు 4,000 సామాజిక భద్రతా పెన్షన్ మంజూరు చేయాలి 2.పెన్షన్ కోసం హెచ్ ఐ వి బాధితులను గ్రామ సచివాలయాలు, కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సులభమైన దరఖాస్తు విధానాన్ని ఏర్పాటు చేయాలి. 3.ఏపీ సాక్స్ , ఆరోగ్యశాఖ, ఎన్టీఆర్ భరోసా విభాగాల మధ్య సమన్వయం చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్క హెచ్ ఐ వి బాధితుడు కూడా పెన్షన్‌కు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలి 4.బాధితుల వ్యక్తిగత ఆరోగ్య వివరాలు బహిర్గతం కాకుండా వారి గోప్యత, ఆత్మగౌరవం కాపాడే విధంగా పెన్షన్ ప్రక్రియను నిర్వహించాలి 5.హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి ఎదురవుతున్న సామాజిక వివక్షను తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి 6.పెన్షన్ మంజూరులో అనవసరమైన జాప్యం లేకుండా, అర్హులైన వారికి ప్రతి నెలా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి 7 ఎయిడ్స్ మహమ్మారి విస్తరించకుండా విద్యార్థులకు,యువతకు, ప్రజలందరికీ అవగాహన, చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా చేయాలి

**- ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా వృద్ధాప్య ,వితంతు, వికలాంగు, మొదలగు వివిధ రకాల పెన్షన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో హెచ్ ఐ వి తో జీవిస్తున్న పేదల సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కోరుచున్నాను ఇది రాజకీయాలకు అతీతమైన మానవతా సమస్య హెచ్ ఐ వి వచ్చింది కాబట్టి ఒక మనిషి గౌరవం తగ్గ కూడదు హెచ్ ఐ వి తో జీవిస్తున్నారని వారి కుటుంబ హక్కులు తగ్గ కూడదు వారు కూడా మన సమాజంలో సమాన గౌరవంతో జీవించాల్సిన పౌరులే. వారు తమ ఆరోగ్య, ఆర్థిక సమస్యలను బహిర్గతంగా చెప్పుకోలేరు, సహాయం అడగలేరు వారిలో వారే ఆర్థిక, అనారోగ్య సమస్యలతో కుమిలిపోతున్న దయనీయమైన పరిస్థితులు వేలాది కుటుంబాల్లో ఉన్న పరిస్థితి వాస్తవం. కాబట్టి ముఖ్యమంత్రి ఈ అంశంపై తక్షణమే అధికారులతో సమీక్ష నిర్వహించి,అర్హత కలిగిన ప్రతి పి ఎల్హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు 4,000 పెన్షన్ అందించే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకొని ప్రభుత్వ పరంగా ఒక ప్రకటన విడుదల చేసి వారిలో మనోధైర్యం నింపాలని కోరుచున్నాను



# స్ఫూర్తినివ్వండి అనే నినాదంతో ప్రారంభమైన వేద 2కె 26








-ఆదిత్యలో ఘనంగా వేద 2కె26

-నిరంతరం నేర్చుకొంటేనే మనుగడ

- వేద 2కె26 లో డా. ఎం శ్రీనివాసరెడ్డి

**గండేపల్లి సెప్టెంబర్ 11 (కదిలించే వార్త)**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేద 2కె26 జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో,అతిథులుగా ఆర్.కె. శరవణన్, హెడ్ -- ఐ ఆర్ డ హెచ్ ఆర్ బి పి.,డాక్టర్ పి.ఆర్.కె. రాజు, మాజీ సి జి ఎం హెచ్ ఆర్ - ఓ ఎన్.జి సి .,డాక్టర్ వి.కె. రాజు, ప్రెసిడెంట్ - ది ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.ఎం.బి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్,ప్రో.వైస్ ఛాన్సలర్లు డా.ఏ.రమేష్,డా.ఎస్.రమాశ్రీ,డా. రవితంగజం, వేద 2కె 26 కో. ఆర్డినేటర్ డా. డి.కిషోర్ పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన భరత నాట్య ప్రదర్శన ఎంతగానో ఆహుతులను అలరించింది.డా.ఎం శ్రీనివాస రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ విద్యార్థులచే నిర్వహించబడుతున్న విజ్ఞాన దాయక జాతీయ స్థాయి కార్యక్రమం వేద విజ్ఞాన కాంతులు వెదజల్లాలని,వేగంగా మారుతున్న నేటి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రపంచంలో నూతన ఆలోచనలను భావి ఇంజినీర్లు పరస్పరం పంచుకోవడానికి ఇటువంటి జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ లు ఎంతో దోహదం చేస్తాయని, అందరూ ఐన్ స్టీన్ లు కాలేరని కానీ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం నిబిడీకృతం అయ్యుంటుందని దానిని వెలికి తీయడానికి ఇటువంటి వేదికలను ఉపయోగించుకుని వారిలోని ప్రజ్ఞను ద్విగుణీకృతం చేసుకోవాలని కోరారు. వక్తలు మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన జ్ఞానం కొరకు గది నాలుగు గోడల మధ్య నేర్చుకొనే విజ్ఞానం సరిపోదని ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ప్రత్యక్ష జ్ఞానం పొంది మెరుగైన ఫలితం పొందడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.ఇంజనీర్స్ అంటే క్రియేటర్స్ సృష్టి కర్తలు అని వారు లేని ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. భావి ఇంజినీర్లు మీరు చేసే ప్రయోగాలు,వినూత్న ఆలోచనలు ఆవిష్కరణలు, స్టార్ట్ అప్స్...దేశ అభివృద్ధికి దోహదం కావాలి. సమాజ ప్రగతి కి ఉపయోగ పడేలా ఉండాలి అని ఆకాంక్షించారు.అందరి కంటే భారతీయులు ఎంతో జ్ఞాన సంపన్నులని, అందు ఆంధ్రప్రదేశ్ వారు మరింత తెలివైన వారు అని ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ ఉంటుందని అయితే ముందడుగు వేసే చొరవ చూపరని వారిని ప్రోత్సహించడానికి ఎన్నో సంస్థలు వ్యక్తులు సిద్ధంగా ఉన్నారని వాటిని అందిపుచ్చుకోవడం లో వారు పరిణతి పొందాలని అన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం కో.ఆర్డినేటర్. డా. డి.కిషోర్ మాట్లాడుతూ సృష్టించండి. ప్రదర్శించండి. ఆవిష్కరించండి. స్ఫూర్తినివ్వండి అనే నినాదం తో ప్రారంభమైన వేద 2కె 26 రెండురోజుల కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం అతిథులు విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రాజెక్టు నమూనాలను తిలకించారు. అధిక సంఖ్యలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ పునర్జీవనంతో కరువు నేలలకు కొత్త జీవం

-5,000 ఎకరాల్లో నేల పునరుజ్జీవనం..

4,000 టన్నుల కార్బన్ ఉద్గారాల నివారణ లక్ష్యం

-మల్బరీ వ్యర్థాలతో బయోచార్ తయారీకి వినూత్న ప్రణాళిక

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**అమరావతి/పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 11:**



రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, శాఖల ఉన్నతాధికారుల సమక్షంలో 'ప్రాజెక్ట్ పునర్జీవనం ౖగాతీశీయవష్ ౖాబఙుతీయవవఝుఝుఎ)' పై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సమగ్ర వివరాలను అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నీటి ఎద్దడి, నేలలో తేమ తగ్గుదల, వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేయడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రాజెక్ట్ పునర్జీవనాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఇటీవల జిల్లాలో 20,000 సాయిల్ హెల్త్ శాంపిల్స్ పరిశీలించగా, నేలలో సేంద్రీయ కార్బన్ శాతం కేవలం 0.38 శాతంగా నమోదైందని, సాధారణంగా ఇది 1 శాతానికి పైగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. నత్రజని స్థాయిలు తక్కువగా ఉండటంతో పాటు సూక్ష్మపోషకాల లోపం కూడా ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

**-5,000 ఎకరాల్లో నేల పునరుజ్జీవనం**

ఐదేళ్ల ప్రాజెక్టులో భాగంగా 5,000 ఎకరాల్లో సాయిల్ రీజనరేషన్ సాధించడం, సుమారు 4,000 టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమాన ఉద్గారాలను (జూ2వ) నివారించడం, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు తొలి ఏడాదిలో 1,000 టన్నుల బయోచార్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

**-మల్బరీ వ్యర్థాలతో బయోచార్**

జిల్లాలోని సెరీకల్చర్ ప్రాంతాల్లో పట్టుపురుగుల మేత అనంతరం మిగిలే మల్బరీ కాండాలను ఘీూలు, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. సేకరించిన కాండాలను బహిరంగంగా ఎండబెట్టి సుమారు 15 శాతం తేమ స్థాయికి తీసుకువచ్చిన అనంతరం ప్రత్యేక కిల్నులో నియంత్రిత, పరిమిత ఆక్సిజన్ వాతావరణంలో బయోచార్‌గా మారుస్తారు. తయారైన పోరస్ బయోచార్‌కు అవసరమైన బయో-ఇన్‌పుట్స్‌ను జోడించి సంవర్ధనం చేస్తామని, తద్వారా నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. శుద్ధి చేసిన బయోచార్‌ను నామమాత్రపు ధరకే రైతులకు అందించనున్నట్లు తెలిపారు.

**-అనేక శాఖల సమన్వయంతో అమలు**

ప్రాజెక్ట్ అమలులో వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, జ=ణూతో పాటు స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సాంకేతిక, నాలెడ్జ్ ఎక్స్‌పర్టైజ్ కోసం IIT గువాహటి ఆధారిత2 J.D.O సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే ఖఖకి చెందిన రేయిన్‌బోహన్ సంస్థతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని, 'ప్లాన్ భూ' వేదిక ద్వారా ప్రాజెక్టుకు ఎండ్-టు-ఎండ్ మానిటరింగ్ నిర్వహించి 800 కార్బన్ క్రెడిట్స్ సాధించే దిశగా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు.

**-రైతులకు, నేలకు బహుళ ప్రయోజనాలు**

బయోచార్‌ను నేలలో వినియోగించడం ద్వారా నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరగడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ వివరించారు. బయోచార్ నేలలో దీర్ఘకాలం నిలిచి కార్బన్‌ను స్థిరీకరించగలదని తెలిపారు. సెరీకల్చర్‌లో మల్బరీ ఆకుల నాణ్యత, కకూన్ బలం పెరగడంతో 20--25 శాతం వరకు దిగుబడి పెరిగినట్లు కేస్ స్టడీస్‌లో వెల్లడైనట్లు తెలిపారు. మిల్లెట్ వంటి పంటల్లోనూ మొక్కల పెరుగుదల, టిల్లర్ల సంఖ్య వంటి అంశాల్లో గణనీయమైన మెరుగుదల నమోదైనట్లు శాస్త్రీయ పరిశీలనల్లో గుర్తించినట్లు పేర్కొన్నారు. కరువు ప్రాంతంలో వ్యవసాయ వ్యర్థాలను వనరులుగా మార్చి.. నేలకు జీవం పోసి.. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా 'ప్రాజెక్ట్ పునర్జీవనం' ఒక వినూత్న కార్యక్రమంగా నిలుస్తుందని కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

